18

# పాలస్తీనాలోని అన్ని భాగాలలోను పరిచర్యను ముగించడం

### పర్ణశాలల పండుగ మొదలుకొని బేతనికి వచ్చేవరకు

పస్కా పండుగకు ఆరు దినాలకు ముందు మినహాయించి, అక్టోబరునుండి ఏప్రిల్ వరకు ప్రభువైన యేసు ఈ కాలపు పరిచర్య ఆరు మాసాలు కొనసాగింది. గత ఆరు మాసాల కాలంవలెనే, యేసు పారిపోయిన వారివలెనే ఉన్నారు. యెరూషలేములోను, యూదయ గ్రామమందును; మరల యెరూషలేములోను; పెరియాలోను; యెరూషలేము నకు సమీపముననున్న బేతనియలోను; పెరియాలోను; మరొకమారు బేతనియాలోను; మరోకమారు పెరియాలోను; సమరయ గలిలయల గుండా జరిగే ప్రయాణ అవకాశంతో, చివరికి యెరూషలేము పరిసర ప్రాంతాలకు ఆయన తిరిగి వచ్చారు.

**1. యెరూషలేమునొద్ద; పర్ణశాలల పండుగ** (యోహాను 7:10; 10:20). – ఇక్కడ, యెరూషలేము సందర్శనాలు మామూలే గనుక, దీనికి మన అధికారం యోహాను. ఆయన గలిలయ విడువకముందు, తాను పండుగ జనంతో వెళ్లి, జాతీయ ప్రధాన నగరంలో తాను మెస్సీయా అయ్యున్నట్టు ప్రకటించుకోమని ఆయన బంధుజనం ఆయనను అడిగారు. అయితే ప్రభువైన యేసుకు తన సొంత ప్లాన్లు ఉన్నాయి. తన స్నేహితుల శరీర సంబంధమైన నిరీక్షణలకు అనుకూలంగా వాటిని ఆయన పాడుచేసికోరు, లేదా సమయం రాక ముందే తన శత్రువులతో సంఘర్షణకు దిగడానికి సిద్ధపడలేదు. ఇంకా పస్కా పండుగ ఆరు నెలలుంది; అప్పుడు లోకంయొక్క నిజమైన పస్కాగా ఆయన తన్ను తానే అప్పగించుకోనైయున్నారు. గనుక ఆయన బంధు జనం గుంపులతో కలిసి పోయారు, ఆయన వస్తారో రారో ఎరుగకయే వెళ్లారు. యెరూషలేములో – “ఆయన ఎక్కడ ఉన్నాడు?” అనే ప్రశ్న ఒక పెదవినుండి మరియొక దానికి బుసకొడుతుంది. చివరిగా, ఆ పండుగ మధ్యలో, యేసు రహస్యంగా యెరూషలేము వచ్చి చేరుకున్నారు, నేరుగా దేవాలయానికి వెళ్లి, బోధింపనారంభించారు. రబ్బీల పాఠాలలోని భాషను ఆయన మాట్లాడక నిర్భయంగా మాట్లాడుతున్నందుకు రబ్బీలు అపహాస్యం చేయబడ్డారు. వ్యభిచారమందు పట్టబడిన ఒక సంఘటన మాత్రం చెప్పబడింది.[1] ఒక అద్భుతం జరిగింది – పుట్టు గుడ్డివాని కన్నులు తెరువబడ్డాయి – అది అభ్యంతర కారణమయింది ఎందుకంటే అది సబ్బాతు దినాన చేయబడింది. ఆయనను రాళ్లతో కొట్టాలన్నంతవరకు యూదులు వెళ్లారు. మంచి

గొర్రెల కాపరి అనే రమ్యమైన అలంకారం క్రింద తాను యిష్టపూర్వకంగా తన గొర్రెలకొరకు ప్రాణముపెట్టనైయున్నట్టు తెలుపుకున్నారు.

**2. యూదయ దేశపు జిల్లాలలో.** – యెరూషలేము యూదులయొక్క పన్నాగాలకు ముందు వెనుకకు తప్పుకున్నవారై, ప్రభువైన యేసు కొన్ని వారాలు పట్టణానికి సమీపంగా గడిపారు. మరొక సబ్బాతు స్వస్థత – ఒక్క అద్భుతం మాత్రమే రికార్డు చేయబడింది; కాని ఉపదేశంతో కూడిన అద్భుతమైన ధన నిధి కురిపింపబడింది వాటిలో కొన్ని భాగాలు, ఆదర్శ ప్రార్థన వంటిది, మరియు ఆవగింజ ఉపమానము, పులిపిండి వంటి గలిలయ పాఠాలలోని కొన్ని తిరిగి చెప్పినట్టు కన్పిస్తాయి. రెండు రమ్యమైన ఉపమానాలు – బుద్ధిహీనుడైన ధనవంతుడు మరియు మంచి సమరయుడు – అనేవి క్రొత్తవియు, లూకాలో ప్రత్యేకమైనవియునై ఉన్నాయి, ఈ రెండు నెలల చరిత్రకు మనమతనికి ఋణస్థులమై ఉన్నాం.

అయితే ఆయన వ్యక్తిగతంగా చేయగలవాడైయున్నందున, అలాటి సువార్త ప్రచారంతో యేసు సంతృప్తి చెందియుండలేదు. సమయం కొంచెముగా ఉంది, చేయవలసినది యింకా ఎంతో ఉంది. ఆయన గలిలయలో ఉన్నప్పుడు పన్నెండు మందిని పంపినట్లు, ఇప్పుడు యూదయలో ఆయన డెబ్బది మందిని పంపుతున్నారు. "దేవుని రాజ్యము సమీపమై యున్నది, మారుమనస్సు పొందుడి" (మత్తయి 3:2, 4:17; మార్కు 1:14బి–15లను కూడా చూడు) అనే పాత సందేశంతోనే వీరు కూడా పంపబడ్డారు.

ఈ కాలంలోనే బేతని సహోదరీల క్షణ దర్శనాన్ని మనం పొందగలుగుచున్నాం. (లూకా 10:38–42): మరియ ప్రభువు పాదాల దగ్గర, మార్త "విస్తారమైన పని పెట్టుకొనుటచేత తొందరపడి" యుండెను (లూకా 10:40).

**3. యెరూషలేములో; ఆలయ ప్రతిష్ఠిత పండుగ** (యోహాను 10:22–42). – మన డిశంబరులో, పర్ణశాలల పండుగ తరువాత రెండు నెలలకు, ప్రభువైన యేసు ఆలయ ప్రతిష్ఠ పండుగ కొరకు యెరూషలేము వచ్చారు. సొలొమోను మంటపము వద్ద యూదులు ఆయనను ఎదుర్కొని, ఆయన మెస్సీయా అయ్యున్నాడో లేదో స్పష్టంగా తమతో చెప్పుమని కోరారు. తన సొంత జీవితం, ఆయన పరిచర్య యిస్తున్న సాక్ష్యం విషయంలో తమ్మును తాము గ్రుడ్డి తనం కలిగించుకున్న వారికి నేరుగా ఏమి చెప్పినా విలువ ఉండదని ఎరిగి వారి ప్రశ్నకు నేరుగా జవాబు చెప్పడానికి నిరాకరించారు. మరోసారి ఆయనను చంపాలని రాళ్లు తీసికొన్నారు. మరోసారి కపెర్నహోము గలిలయవలె, యెరూషలేము యూదయలు ఆయనకు మూతవేయబడ్డాయి. యొర్దానుకు అవతల సగం అన్యులుండే పెరియా మాత్రం ఆయనకు తెరువబడియుంది; అక్కడికి ఆయన తన ముఖాన్ని త్రిప్పుకున్నారు.

**4. బేతని వద్ద; లాజరును బ్రతికించడం** (యోహాను 11:1–54). – పెరియాలోని ప్రభువు పరిచర్య లాజరు మరణంచే అంతరాయాన్ని పొందింది. బేతనియ వద్ద ఆయన చుట్టునున్న చిన్న సమూహం విషయం ఎక్కువగా స్పష్టమౌతుంది. ప్రభువు గొప్ప హృదయం లోకాన్ని తనలోనికి తీసికొంది; అయినా వింతైన జాలిగా, "యేసు మార్తను, ఆమె సహోదరిని, లాజరును ప్రేమించెను" (యోహాను 11:5). దాఖలు చేయబడని

సందర్భనాలనేకాలు ఆయన ఆ యింటికి చేసి ఉండవచ్చు. మరణించే తన స్నేహితుని నుండి, దుఃఖించుతున్న సొదరీలనుండి పెరియాలో తొలిగియుండడం అలక్ష్యం చేయాలని మాత్రం కాదు. అనేక వందల మందిని బాగు చేసినట్టు అతని బాగు చేయడానికి ఆయన తిరిగి వచ్చియుంటే, వారును మనమును ఎంత పోగొట్టుకొని యుండేవారమో! ఆయన చివరికి, వారితో ఏడ్వడానికిని, విరిగిన వారి హృదయాలలో నుండి తమ విశ్వాసాన్ని ఒప్పించడానికిని – "నేను పునరుత్థానమును జీవమునై యున్నాను" (యోహాను 11:25) అనే మాటలు పల్కి అసంఖ్యాకములగు దుఃఖపూరితులైన వారిని ఆదరించడానికిని, ఆయన మాటలను కార్యములలో ప్రదర్శించడానికినీ అక్కడికి వచ్చి చేరుకున్నారు. ప్రభువు పెరియానుండి పిలువనంపబడి, చనిపోయిన లాజరును లేపిన సందేశమిచ్చిన అధ్యాయాన్ని లోకం పోగొట్టుకొన తగింది కాదు.

యెరూషలేమునకు అంత సమీపంలో జరిగిన అంతటి మహా గొప్ప అద్భుతం కలవరం పుట్టించక పోదు. అనేకులు ఆయనయందు విశ్వాసముంచారు; అయితే పరలోకమందు గాని, భూమియందుగాని ఉన్న ఏ శక్తియు వేషధారులైన పరిసయ్యులను, కపటులైయున్న సద్దూకయ్యులను నమ్మించనేరదు. ఈ భయంకరమైన అద్భుతంలో కత్తి మొనలువలె అనేక ప్రశ్నలు పైకి వచ్చుచుండగా, వాటన్నిటికి ఒకే సమాధానాన్ని కనుగొన్నారు. కయిప అనే ప్రధాన యాజకుని సలహా మేరకు సభవారు ఆయన మరణాన్ని శాసించారు. బ్రతికియున్న లాజరు జవాబు చెప్పలేని వివాదంగా నిలిచియున్నాడు, గనుక ఆ తీర్మానంలోనే అతన్ని కూడా ఉంచేలా వారు మాట్లాడుకున్నారు. అందువలన ప్రభువు ఎఫ్రాయిముకు వెళ్లిపోయారు, అక్కడనుండి పెరియాకు, సమరయ, దక్షిణ గలిలయగుండా ప్రయాణం చేస్తూ వెళ్లియుండవచ్చు.

**5. పెరియాలోని పరిచర్య** (లూకా 13:22–17:10; మత్తయి 19–20:28). – పెరియాలో ప్రభువైన యేసును పోల్చి చూస్తే ఒక క్రొత్త పొలంలో ఉన్నట్టున్నారు. అది యోహాను యొక్క ప్రారంభ పరిచర్య దృశ్యం (యోహాను 10:40;ని 1:28తో పోల్చి చూడు); యోహాను నాటిన దానిని ప్రభువు కోశారనేది నిస్సందేహం. ఎందుకంటే, గలిలయలో తొలి విజయం పొందినట్టు యిక్కడ జరిగిన పని ఫలితాలనిచ్చింది (యోహాను 10:41, 42). ఏ ఒక్క అద్భుతాన్నైనా పెరియాకు ఆరోపింప చేయడం సందేహం; అయితే వింతైనదియు మిక్కిలి హృదయ పూర్వకమైనదియునైన సందేశము అక్కడనుండి మనకు లభించింది. రెండవ గొప్ప ఉపమానాల సముదాయం యిక్కడ పలుకబడి, లూకాచే దాఖలు చేయబడింది: అందులో గొప్ప రాత్రి భోజనం, తప్పిపోయిన గొర్రె (మత్తయి 18:12–14లో కూడా యిది చెప్పబడింది). పోగొట్టుకొన్న నాణెం, తప్పిపోయిన కుమారుడు, అన్యాయస్థుడైన గృహ నిర్వాహకుడు, ధనవంతుడు, లాజరు, నిర్భాగ్యురాలైన విధవరాలు, పరిసయ్యుడు, సుంకరి – అనేవి ఉన్నాయి. మత్తయి ద్రాక్షా తోటలోని పనివారు అనేదాన్ని కలిపాడు. మత్తయి, మార్కు, లూకాలు ముగ్గురు చిన్న పిల్లలను ప్రభువు ఆశీర్వదించడం, యౌవనస్థుడైన ధనవంతుడు అనే విషయాలను దాఖలు చేశారు. యొర్దానును, యెరూషలేమును వారు సమీపిస్తున్నప్పుడు, అది ముగించే సమయంలో, తన కుడివైపున ఒకడును ఎడమవైపున ఒకడును కూర్చుండనిమ్మని యాకోబు, యోహానులు

ప్రభువును అడుగుతారు. వారు కిరీటాలను గూర్చి కలలు కంటున్నారు; ఆయనేమో సిలువవైపు ఎదురు చూస్తున్నారు. పెరియాకు వెనుక వదలిపెట్టి, ఎరికో వద్ద మామూలుగా ప్రభువు యొర్దానును దాటుతున్నారు. పాత పట్టణాన్ని ఆయన దాటివస్తూ ఉండగా గుడ్డివాడైన బర్తమయి చూపుపొందాడు, క్రీస్తు ఏ పనిని తీసికొని వచ్చాడో దానితో ఆయన జక్కయ్య అనే సుంకరి అంతరంగపు స్వస్థతను కలిగించారు, తిన్నని ఎత్తయిన స్థలానికి ఎక్కిపోతూ, పస్కాకు ఆరు దినాలు ముందుగా ఆయన బేతనియ అనే గ్రామానికి వచ్చి చేరుకున్నారు. దూర ప్రయాణాలు అయిపోయాయి; అంతం సమీపంగా ఉంది.

సూచన

[1]ఈ భాగం యోహాను సువార్తలో భాగం కాక పోయినప్పటికి, చరిత్రాత్మకమైనది కావచ్చు. అతి ప్రాచీన చేతి ప్రతులలో యిది కన్పించదు.